దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

దివ్యాంగుల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 7: దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే హెచ్ విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పది మంది దివ్యాంగులకు జిల్లా సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన బ్యాటరీ ట్రైసైకిళ్లను జిల్లా కేంద్రంలోని ఐబీ అతిథి గృహ ఆవరణలో ఎమ్మెల్యే బుధవారం అందజేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని మినీ అంగన్ వాడీ కేంద్రాల్లో టీచర్లుగా పని చేస్తున్న పలువురికి అంగన్ వాడీ టీచర్ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రవూఫ్ ఖాన్, సీడీపీవోలు కవిత, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి స్వర్ణలత, పెద్దపల్లి జడ్పీటీసీ బండారి రామ్మూర్తి, కౌన్సిలర్ నూగిళ్ల మల్లయ్య, నాయకులు ఉప్పు రాజు, సందనవేని రాజేందర్ యాదవ్, మినుపాల ప్రకాశ్ రావు, భూషనవేని సురేశ్ గౌడ్, ఎరుకల రమేశ్, గోపగాని సారయ్యగౌడ్, ఎనగందుల ప్రదీప్, తూముల మహేశ్, పలువురు అధికారులు, నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

కిక్కిరిసిన మల్లన్న ఆలయం

ఆలయంలో పట్నాలు వేస్తున్న భక్తులు

ఓదెల, ఫిబ్రవరి 7: ఓదెల మల్లికార్జునస్వామి ఆలయం బుధవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. పక్షం రోజుల్లో సమ్మక్క, సారలమ్మ జాతర జరగనున్న నేపథ్యంలో బుధవారం మల్లన్న ఆలయానికి భక్తుల తాకిడి భారీగా పెరిగింది. తెల్లవారుజాము వరకే ఆలయ ఆవరణ అంతా భక్తులతో రద్దీగా కనిపిచింది. వివిధ దూర ప్రాంతాల నుంచి ప్రత్యేక వాహనాలతో పాటు రైళ్లు, బస్సుల ద్వారా ఆలయానికి చేరుకున్నారు. ఇక్కడి కోనేరులో స్నానాలు ఆచరించి స్వామి వారికి పిండిల ముగ్గుతో ఒగ్గు పూజారులతో పట్నాలు వేశారు. బోనాలు సమర్పించి, మొక్కులు అప్పజెప్పారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

నాడు రోడ్డు కోసం నిరసన..

నేడు పట్టించుకోని ఎమ్మెల్యే

కల్యాణ్‌నగర్ రోడ్లకు మోక్షం కల్పించాలని బైఠాయించిన కార్పొరేటర్

కమిషనర్ చాంబర్ ఎదుట బైఠాయించిన కార్పొరేటర్, డివిజన్ ప్రజలు

కోల్‌సిటీ, ఫిబ్రవరి 7 : గతేడాది జూలై 17న అప్పటి కాంగ్రెస్ నాయకుడు, ప్రస్తుత రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రామగుండం నగరపాలక సంస్థ 42వ డివిజన్ పరిధిలోని కల్యాణ్‌నగర్, మేదరిబస్తీ ప్రధాన రోడ్లను బాగుచేసి మోక్షం కల్పించాలని ఏకంగా ఒకరోజు బంద్‌కు పిలుపునివ్వడంతో పాటు పార్టీ నాయకులతో కలిసి రోడ్లపై నిరసనకు దిగారు. అయితే, ఆ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు నెలలు కావస్తుండడం, నిరసన తెలిపిన నాయకుడే ఎమ్మెల్యే అయినా రోడ్లను బాగు చేయడం లేదని బుధవారం డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ బాల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజలు బల్దియా కార్యాలయంలో బైఠాయించారు. గతంలో ప్రస్తుత ఎమ్మెల్యే నిరసన చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇటీవల న్యాయవాది గజ్జెల్లి వెంకటేశ్వర్లు గాంధీ వర్ధంతి రోజు కల్యాణ్‌నగర్ చౌరస్తాలో సత్యగ్రహ దీక్ష చేపట్టగా, ఎవరూ స్పందించకపోవడంతో బుధవారం ఆ డివిజన్ కార్పొరేటర్ ఇలా నిరసన తెలిపారు. పట్టణ ప్రగతి ద్వారా మేదరిబస్తీ రోడ్డుకు రూ.45లక్షలు, మేకల మార్కెట్ ఏరియాలో సీసీ రోడ్డుకు రూ.15లక్షలు మంజూరు కాగా, గతేడాది బుద్ధి తిరుపతి అనే కాంట్రాక్టర్ టెండర్ దక్కించుకున్నాడనీ, ఇప్పటివరకు కూడా పనులు చేపట్టడం లేదని వాపోయారు. సంబంధిత కాంట్రాక్టర్‌తోపాటు కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టింపు లేదనీ, ప్రధాన వ్యాపార కేంద్రం కావడంతో, రోడ్లు అధ్వాన్నంగా ఉండటంతో అటు వ్యాపారాలు నడవక, ఇటు వాహనదారులు వచ్చే పరిస్థితి లేక అధ్వాన్నంగా మారిందన్నారు. ఆందోళన విషయం తెలుసుకున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జేఅరుణ శ్రీ కార్యాలయానికి చేరుకొని వెంటనే స్పందించారు. సదరు కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో చేర్చి పనులను రీ కాల్ చేసి త్వరితగతిన పనులను చేపట్టాలని కమిషనర్ నాగేశ్వర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

క్రషర్లలో పాల్యూషన్ అధికారుల తనిఖీ

పాలకుర్తి, ఫిబ్రవరి7: కన్నాల క్వారీలు, క్రషర్ల వద్ద కాలుష్యం తీవ్రత అంచనాకు ప్రాంతీయ కాలుష్య నియంత్రణ అధికారులు యంత్రాలతో పర్యటించారు. క్రషర్ల దుమ్ము, క్వారీల్లో బ్లాస్టింగ్‌ల మూలంగా వచ్చే శబ్దాలను పరిశీలించేందుకు వరంగల్‌కు చెందిన ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్ట్ బీ జీమూతవాహన, అసిస్టెంట్ సైంటిస్ట్ జీ మహేశ్, ఈ జ్యోతి రెండురోజులుగా క్రషర్లను పరిశీలిస్తున్నారు. స్థానికంగా ఉన్న కాలుష్యాన్ని యంత్రాలతో పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు తెలిసింది.

సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 7: మొదటి కాన్పులోనే సాధారణ ప్రసవాలు జరిగేలా డాక్టర్లు, కింది స్థాయి సిబ్బంది ప్రణాళికబద్ధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశించారు. పెద్దపల్లి ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని బుధవారం తనిఖీ చేశారు. వార్డుల్లో పారిశుధ్య నిర్వహణ, గర్భిణులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. బాలింతలు, గర్భిణుల సహాయకులతో స్వయంగా మాట్లాడారు. దవాఖానలో మొదటి కాన్పుకు వచ్చే గర్భిణులకు సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలన్నారు. వారితో నిత్యం వ్యాయామాలు చేయించాలని సూచించారు. దవాఖానలో సిజేరియన్లు తగ్గేలా చూడాలన్నారు.

ప్రభుత్వ దవాఖానలో శిశువును ఆడిస్తున్న కలెక్టర్

కవలలను ఎత్తుకొని.. ఆడించిన కలెక్టర్

పెద్దపల్లి మండలం చిన్న బొంకూర్ గ్రామానికి చెందిన బాలసాని లావణ్య-సంపత్‌కు రెండో కాన్పులో కవలలు ఆడపిల్లలు జన్మించారని తెలిసి కలెక్టర్ వారితో కాసేపు మాట్లాడారు. ఆడపిల్లంటే తనకు ఎంతో ఇష్టమని చెప్పారు. ఆడ పిల్లలు పుట్టారని దిగులు చెందవద్దని తల్లిదండ్రులకు సూ చించారు. కవలలలను కాసేపు ఎత్తుకొని ఆడించారు. కవలలుగా జన్మించిన ఆడపిల్లలు భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణిస్తారని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ దీవించారు. ఇక్కడ దవాఖాన డీసీహెచ్ఎస్ డాక్టర్ రమాకాంత్, వైద్య సిబ్బంది ఉన్నారు.

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవేకు భూములివ్వం

మాట్లాడుతున్న పుట్టపాక గ్రామ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసితులు

మంథని, ఫిబ్రవరి 7: గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే కోసం ప్రభుత్వానికి తమ భూములు ఇచ్చేది లేదని పుట్టపాక పంచాయతీ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసితులు స్పష్టం చేశారు. మంథనిలోని ప్రెస్ క్లబ్‌లో బుధవారం వారు మాట్లాడారు. ఆర్డీవో నిర్వాసితులతో సమావేశమై ఎకరాకు రూ. 6లక్షల చొప్పున పరిహారం ఇస్తామని వెల్లడించారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా రూ.6లక్షలకు ఎకరం భూమి రాదన్నారు. వెంపాడు నుంచి మహబూబ్‌పల్లి వరకు దాదాపు 63 ఎకరాలకు పైగా భూమిని గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణం కోసం రైతులు కోల్పోతున్నారన్నారు. ప్రస్తుతం తమ భూములకు ప్రైవేట్‌గా ఎకరానికి రూ. 30 లక్షల నుంచి 50లక్షల వరకు ధర పలుకుతుందన్నారు. తాము చెప్పిన పరిహారంతో పాటు పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్డీవోకు సైతం వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసితులు శ్రీనివాస్, ఆర్. శ్రీనివాస్, మల్లయ్య, సత్యనారాయణ, మల్లయ్య, వెంకటి, జీవిరెడ్డి, రాజయ్య, రాయమల్లు, రమాదేవి, ప్రభాకర్, శంకరయ్య, శ్రీనివాస్, స్వామి, పర్వతాలు, రవీందర్, ఓదెలు, సత్తయ్య, రాజయ్య పాల్గొన్నారు.

గుర్తింపు సంఘం పిట్ కమిటీ పరిచయం

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 7: సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా గుర్తింపు సంఘం జీఎం ఆఫీస్ పిట్ కమిటీని ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణకు పరిచయం చేశారు. ఏరియా సెక్రటరీ జీగురు రవీందర్, కేంద్ర ఉపాధ్యక్షుడు ఎల్ ప్రకాశ్, బ్రాంచి ఉపాధ్యక్షుడు రాజారత్నంలతో కలిసి నూతనంగా ఎన్నుకున్న జీఎం ఆఫీస్ కమిటీని జీఎంకు పరిచయం చేశారు. గౌరవాధ్యక్షుడిగా ఎన్ శివశంకర్, పిట్ కార్యదర్శిగా సీహెచ్ మహేందర్, అసిస్టెంట్ సెక్రటరీగా విక్రం రెడ్డి, కార్యదర్శిగా సాగర్, సభ్యులుగా కొమురయ్య, సమత, దివ్య, విష్ణు, లక్ష్మీ ఉన్నారు.

మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం

గోదావరిఖని, ఫిబ్రవరి 7 : ఆర్జీ-1 జీడీకే-2 గనిపై జీఎం చింతల శ్రీనివాస్ మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరు అంకితభావం, సమష్టి కృషితో, నాణ్యతతో రక్షణతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో కమిటీ అధికారులు ఎస్‌వోటు జీఎం రామ్మోహన్, ఇంజినీర్ రామ్మూర్తి, ఏజీఎం లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, అమరేందర్ రెడ్డి, మేనేజర్ రామస్వామి, తిరుపతి, వెంకటేశ్వర్లు, రామస్వామి, క్రాంతి, ఇంజినీర్ రాజన్న తదితరులున్నారు.

బొగ్గు రవాణాలో నాణ్యత పెంచాలి

ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 7 : బొగ్గు ఆధారిత పరిశ్రమల వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించేలా చర్యలు తీసుకోవాలని ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ అన్నారు. బుధవారం ఆర్జీ-2 పరిధిలోని ఓసీపీ-3 సీహెచ్‌పీలో మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ పర్యటించింది. ఈ సందర్భంగా జీఎం ఉద్యోగులతో మాట్లాడారు. 2024-25 వార్షిక ఉత్పత్తిపై సమీక్షించి పలు సూచనలు చేశారు.

ఓసీపీ-1 బేస్‌వర్క్‌షాప్‌లో....

సింగరేణి సంస్థ ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-1 బేస్ వర్క్‌షాప్‌లో మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ బుధవారం పర్యటించింది. ప్రాజెక్టు అధికారి ఎన్ రాధాకృష్ణ మాట్లాడారు. యాజమాన్యం ఓసీపీ-1కు నిర్దేశించిన వార్షిక ఉత్పత్తిని వివరించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్, కమిటీ సభ్యులు నర్సింహారావు, బచ్చ రవీందర్, రాజేంద్రప్రసాద్, మురళీకృష్ణ, వెంకటరామచంద్ర,

సీహెచ్‌పీలో మాట్లాడుతున్న జీఎం

సదానందం, ఓసీపీ-1లో ఏలీషా, శ్రీనివాసులు, చంద్రశేఖర్, రవీందర్ రెడ్డి, ఆర్ శ్రీనివాస్, యూనియన్ ప్రతినిధులు డీటీ రావు, జీ. తిరుపతి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఉద్యమ నేతను విమర్శిస్తే ఊరుకోం

సుల్తానాబాద్, ఫిబ్రవరి 7 : ఉద్యమ నేత, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌ను విమర్శిస్తే కాంగ్రెస్ నాయకులకు రాజకీయ మనుగడ ఉండదని సుల్తానాబాద్ మాజీ ఎంపీటీసీ సూరయ్యా అన్నారు. సుల్తానాబాద్‌లో బుధవారం ఆయన మాట్లాడారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసింది లేదన్నారు. ఉద్యమమే ఉపిరిగా చావు నోట్లో తల పెట్టి రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని, అలాంటి వ్యక్తిని కాంగ్రెస్ శ్రేణులు విమర్శించడం సిగ్గు చేటన్నారు. ఆయన వెంట కొయ్యడ అనిల్, కాళీచరణ్, రాజు, రజన్‌కుమార్, శివ, నరేశ్, రాజు, చిలగాని సందీప్, తదతరులున్నారు.

గాయత్రి విద్యానికేతన్‌లో సంగీత విభావరి

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 7 : పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్‌లో ఇంట్రాడ్ సోచ్ ఫౌండేషన్ (హైదరాబాద్) ఆధ్వర్యంలో అంధ కళాకారులతో బుధవారం సంగీత విభావరి నిర్వహించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల గొప్పతనంపై ఆలపించిన గేయాలు ఆలోచింపజేశాయి. కళాకారులను కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజియొద్దీన్, నవీన్, స్రవంతి, పాల్గొన్నారు.

పాత్కపల్లి విండో చైర్మన్ పై అవిశ్వాస నోటీసు

ఓదెల, ఫిబ్రవరి 7: పాత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి పై అవిశ్వాసం ప్రకటిస్తూ మెజార్టీ డైరెక్టర్లు బుధవారం పెద్దపల్లిలో సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ రామ్మోహన్‌కు నోటీసు అందజేశారు. పలువురు డైరెక్టర్లు ఎమ్మెల్యే విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వెంటనే అవిశ్వాస నోటీసు ఇచ్చారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

జ్యోతినగర్(రామగుండం), ఫిబ్రవరి 7: రామగుండం పట్టణంలోని 20వ డివిజన్ మల్యాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని స్థానిక బీఆర్ఎస్ కార్పొరేటర్ కన్నూరి సతీశ్ కుమార్ బుధవారం పరిశీలించారు. రెండు రోజులుగా భోజనంలో పురుగులు రావడంతో విద్యార్థులు సరిగా భోజన చేయడం లేదని తెలుసుకున్న కార్పొరేటర్ పరిశీలించారు. బియ్యంలో పురుగులు ఉన్నాయని, నివారణ చర్యలు చేపట్టినప్పటికి పూర్తి స్థాయిలో ఆరికట్టలేదని స్కూల్ సిబ్బంది, మధ్యాహ్న భోజన వర్కర్ నేరుగా పేర్కొన్నారు. దీంతో కార్పొరేటర్ నిల్వ ఉన్న 5 క్వింటాళ్ళ బియ్యాన్ని మార్పిడి చేయాలని తహసీల్దార్‌ను కోరారు. మధ్యాహ్నం భోజనంలో పురుగులు రావడంపై అడిషనల్ కలెక్టర్, ఎంఈవో దృష్టికి తీసు కెళ్లారు. పురుగుల అన్నం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైతే సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని కార్పొరేటర్ అన్నారు.

13లోగా అభ్యంతరాలు తెలియజేయాలి..

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 7 : జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఆయుష్ విభాగంలో ఖాళీగా ఉన్న ఆయుష్ వైద్యాధికారి-1, ఫార్మాసిస్ట్-6, స్వీపర్ కమ్ నర్సింగ్ ఆర్డర్లీ-2 పోస్టుల ఉద్యోగ ప్రకటనకు సంబంధించిన ప్రొవిజనల్ మెరిట్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈనెల 13లోగా తెలియజేయాలనా డీఎంహెచ్‌వో డాక్టర్ కే ప్రమోద్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొవిజనల్ మెరిట్ జాబితాను జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయం నోటీసు బోర్డుపై, జిల్లా వెబ్‌సైట్‌లో ఈనెల 8న ప్రదర్శించనున్నట్లు తెలిపారు. అభ్యంతరాలు ఉన్న వారు సం బంధిత పత్రాలతో ఈనెల 13లోగా సంప్రదించాలని సూచించారు. జాబితాలో ఎలాం టి సవరణలు చేయబోమని స్పష్టం చేశారు.

కొలనూర్ సమ్మక్క జాతర ఏర్పాట్ల పరిశీలన

ఓదెల, ఫిబ్రవరి 7: కొలనూర్‌లోని గుట్టల ప్రాంతంలో గల సమ్మక్క, సారలమ్మ జాతర ఏర్పాట్లను పోలీసులు పరిశీలించారు. పాలక వర్గంతో పాటు స్థానికులతో చర్చించారు. సుల్తానాబాద్ సీఐ జగదీశ్, పాత్కపల్లి ఎస్ఐ శ్రీధర్ జాతర స్థలాన్ని సందర్శించారు. సమస్యలు అధిగమించడానికి పలు సూచనలు చేశారు. ఇక్క మాజీ సర్పంచ్‌లు ఢిల్లీ శంకర్, మాటూరి వెంకటస్వామి, నాయకులు కర్రె సంజీవరెడ్డి, దొడ్డె శంకర్, వీర్ల సదయ్య, డైరెక్టర్లు సామ రాజేందర్, బైరి సంతోష్‌గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

అభినందించిన ఎంఈవో సురేందర్ కుమార్

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 7: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయస మావేశమందిరంలో విద్యార్థులకు పలు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. పపలువురు విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక య్యారు.ఎంఈవో సురేందర్ కుమార్ వారిని అభినందించారు. కార్యక్రమంలో హెచ్ ఎంలు రాంచంద్రం, పురుషోత్తం, డీసీబీ అసిస్టెంట్ సెక్రటరీ మూల నరేశ్, సీఆర్పీలు బాల సాని వెంకటేశం, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెల, ఫిబ్రవరి 7: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పొత్కపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మండల స్థాయిలో బుధవారం సైన్స్ పోటీలు నిర్వహించారు. వివిధ పోటీల్లో జిల్లా స్థాయికి అక్షిత, ఐరా రోషన్, అభిజ్ఞ, ఫాసియా తబస్సుమ్ ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎన్‌వో రమేశ్, సాంబయ్య, అమృత కిషోర్, శ్రీవిష్ణు, వెంకటరమణ, రఘుపతి, వంశీకృష్ణ, రాంచంద్రం పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య

మంథని, ఫిబ్రవరి 7: ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని మంథని బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం తెలిపారు. స్థానిక జడ్పీహెచ్ ఎస్ బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో బుధవారం సమావేశమయ్యారు. ప్రభుత్వ కళాశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. హెచ్ఎం సుమలత, ఉపాధ్యాయుడు భరత్‌రెడ్డి, అధ్యాపకులు శ్రీధర్‌రావు, తిరుమల్, తిరుపతి, ఉన్నారు.

జేఎన్టీయూ ప్రొఫెసర్ బదిలీ

రామగిరి, ఫిబ్రవరి 7: మంథని జేఎన్టీయూ కళాశాలలో సివిల్ హెచ్‌వోడీ ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాసులు సుల్తాన్‌పూర్ జేఎన్టీయూకు బదిలీ అయ్యారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి, అధ్యాపకులు సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో హెచ్‌వోడీలు ఆర్ దుర్గారావు, రాంనరేశ్, మూర్తి, జగన్నాథ జెట్టి, సతీశ్, రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి సాయం

పాలకుర్తి, ఫిబ్రవరి7: ఈసాలతక్కళ్లపల్లి గ్రామానికి వొడ్నాల ప్రభాకర్ ఇటీవల ఆత్మహత్య చేసుకొగా, బాధిత కుటుంబానికి తోటి లారీ డ్రైవర్లు అండగా నిలిచారు. రూ.75 వేలు పోస్టాఫీస్‌లో ప్రభాకర్ కూతు రు రక్షిత పేరిట బుధవారం డిపాజిట్ చేశారు.

టాఫిక్ సీఐగా రవి బాధ్యతల స్వీకరణ

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 7: రామగుండం ట్రాఫిక్ సీఐగా వరగంటి రవి బుధవారం బాధ్యతలు చేపట్టారు. 2012 బ్యాచ్‌కు చెందిన సీఐ గతంలో పెద్దపల్లి జిల్లా ఇంటెలిజెన్స్ సీఐగా, కరీంనగర్‌లో సీసీఎస్‌గా పనిచేశారు. రామగుండం ట్రాఫిక్ విభాగానికి బదిలీ చేశారు.

ప్రయాణికులకు హెల్మెట్ల పంపిణీ

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 7: రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా హెల్మెట్ లేకుండా మోటార్ బైక్‌లు నడుపుతున్న వాహనదారులకు ఆర్ఎఫ్‌సీఎల్ యాజమాన్యం పట్టణంలో ఉచితంగా హెల్మెట్ల పంపిణీ చేపట్టింది. రామగుండం ట్రాఫిక్ సీఐ రవి వాహనదారులకు హెల్మెట్లు అందజేశారు. ఆర్ఎఫ్‌సీఎల్ యాజమాన్యానికి సీఐ కృతజ్ఞతలు తెలిపారు. ట్రాఫీక్ ఎస్ఐ ఉదయ్‌కిరణ్, సేఫ్టీవిభాగం ప్రదీప్ ఉన్నారు.

పరామర్శ

ముత్తారం, ఫిబ్రవరి 7: ముత్తారం మండలానికి చెందిన బస్ డ్రైవర్ శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో గాయపడాడరు . కరీంనగర్‌లోని రెనే హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ బుధవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ కు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి

సుల్తానాబాద్, ఫిబ్రవరి 7: అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో క్రీడలకు ప్రాధాన్యమిస్తున్నామని విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి తెలిపారు. సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థి పారువెళ్లి విశ్వనాథ్ త్రోబాల్‌లో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశ్వనాథ్‌ను అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ తోపా టు అధ్యాపకులు ఉన్నారు.

విశ్వనాథ్‌ను అభినందిస్తున్న అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి

బీఎస్పీకి రాజీనామా

సుల్తానాబాద్, ఫిబ్రవరి 7 : బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేశ్, ఆయన కుమారుడు తోట మధు ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలో కొంత మంది తమను నమ్మించి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్‌రావు సహకారంతో త్వరలోనే గులాబీ పార్టీలో చేరుతామని ప్రకటించారు.

తోట వెంకటేష్

భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

కమాన్‌పూర్, ఫిబ్రవరి 7: గుండారంలో ఈనెల 20, 21 తేదీల్లో నిర్వహించనున్న సమ్మక్క -సారలమ్మ జాతరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని మంథని డీఎల్పీవో తేజావత్ రాంబాబు సూచించారు. గుండారంలోని సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణంలో అభివృద్ధి పనులను బుధవారం పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో విజయ్‌కుమార్, ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ పిడుగు నర్సయ్య, హనుమాన్ ఆలయ ధర్మకర్త దండె సదయ్య, కార్యదర్శి గర్రెపల్లి నరేశ్, అసిస్టెంట్ సతీశ్, రాజు, జవ్వరాజు ఉన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

అంతర్గాం, ఫిబ్రవరి 7: మండలంలోని పెద్దంపేటలో డ్రైనేజీ నిర్మాణ పనులను ఎంపీటీసీ కొలిపాక శరణ్య మధూకర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఇక్కడ కార్యదర్శి రమ్య, కోల మధు, లైనెట్టి లావణ్య, కోల స్వరూప, శారద, గ్రామస్తులు ఉన్నారు.

ప్రత్యేకాధికారికి సన్మానం

మంథని రూరల్, ఫిబ్రవరి 7: రచ్చపల్లి పంచాయతీ ప్రత్యేకాధికారి ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ రాజ్‌కుమార్‌ను మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్ యాదవ్ బుధవారం సన్మానించారు. ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టిన రాజ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఉప సర్పంచ్ గుర్రం సదానందం, సెక్రటరీ హరీష్ పాల్గొన్నారు.

ఉత్పత్తి దశలోకి బీ థర్మల్ విద్యుత్ కేంద్రం

జ్యోతినగర్(రామగుండం), ఫిబ్రవరి 7: రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేం